మామిడాల ఇస్తారి పరిశోధనలకు రెండు పేటెంట్లు

మామిడాల ఇస్తారి, పరిశోధకులకు పేటెంట్ సర్టిఫికెట్లు అందజేస్తున్న వీసీ ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ రాంచంద్రం

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 22 : కాకతీయ విశ్వవిద్యాలయం జంతుశాస్త్ర విభాగం ప్రొఫెసర్ మామిడాల ఇస్తారి పర్యవేక్షణలో పూర్తిచేసిన ఇద్దరు పీహెచ్‌డీ పరిశోధకుల పరిశోధనలకు భారత ప్రభుత్వ పేటెంట్ కార్యాలయం నుంచి పేటెంట్ మంజూరైంది. ప్రొఫెసర్ ఇస్తారి మార్గదర్శకత్వంలో డాక్టర్ లూనావత్ వెంకన్న పీహెచ్‌డీ పూర్తి చేయగా, అనంతరం ఆయన అదే మార్గదర్శకత్వంలో పోస్ట్ డాక్టరల్ ఫెలోషిప్(పీడీఎఫ్) కూడా పూర్తిచేశారు. ఔషధ మొక్కల నుంచి తయారు చేసిన రసాయనాల బయోలాజికల్ యాక్టివిటీపై డాక్టర్ వెంకన్న చేసిన పరిశోధనకు సంబంధించి 2023 ఏప్రిల్‌లో భారత ప్రభుత్వ పేటెంట్ కార్యాలయానికి దరఖాస్తు పంపినట్లు ఇస్తారి తెలిపారు. ఈ నెల 20న ఈ పరిశోధనకు పేటెంట్ మంజూరైనట్లు ఆయన వెల్లడించారు. ఇస్తారి పర్యవేక్షణలో ప్రస్తుతం పీహెచ్‌డీ చేస్తున్న బూర్గుల కవిత చేసిన పరిశోధనకు కూడా పేటెంట్ లభించింది. కెలొట్రోపిస్ ప్రోసీరా(శ్వేతార్క) మొక్క వేళ్ల నుంచి పొందిన రసాయనాన్ని మాడిఫై చేసి దాని బయోలాజికల్ యాక్టివిటీని పెంచే అంశంపై ఈ పరిశోధన కొనసాగింది. 2024లో దీనికి సంబంధించిన పూర్తి సమాచారం భారత ప్రభుత్వ పేటెంట్ కార్యాలయానికి సమర్పించగా, ఈ నెల 21న ఈ పరిశోధనకు పేటెంట్ మంజూరైనట్లు ఇస్తారి తెలిపారు. ఈ రెండు పరిశోధనలకు పేటెంట్ మంజూరవడంతో మామిడాల ఇస్తారి, లూనావత్ వెంకన్న, బూర్గుల కవితకు సంబంధించిన పేటెంట్ సర్టిఫికెట్లను కేయూ వీసీ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి శనివారం అందజేశారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం, యూజీసీ కో-ఆర్డినేటర్ మల్లికార్జున్‌రెడ్డి, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ సుంకరి జ్యోతి వారిని అభినందించారు.

పబ్లిక్‌గార్డెన్‌లో చికెన్‌మేళా నిర్వహిస్తున్న నిర్వాహకులు

పబ్లిక్‌గార్డెన్‌లో 'చికెన్ మేళా'

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 22 : బర్డ్‌ఫ్లూపై వస్తున్న అపోహలను తొలిగించేందుకు వెన్కాబ్, నెక్ ఆధ్వర్యంలో శనివారం హనుమకొండ పబ్లిక్‌గార్డెన్‌లో చికెన్ మేళా నిర్వహించారు. 200 కిలోల చికెన్ కర్రీ, ఫ్రైతో పాటు 2 వేల గుడ్లతో భోజనం ఏర్పాటు చేశారు. 70 డిగ్రీల వేడిలో చికెన్ ఉడికిస్తే ఎలాంటి వైరస్ ఉన్నా చనిపోతుందని, ఇతర రాష్ట్రంలో బర్డ్‌ఫ్లూ వచ్చిందని మన దగ్గర ఎలాంటి వైరస్ లేదని వెన్కాబ్, నెక్ ఆచరీస్ వరంగల్ బ్రాంచ్ మేనేజర్ బీ వెంకటేశ్ తెలిపారు. ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించడానికి రోజూ అవగాహన కల్పిస్తూ చికెన్‌తో భోజనం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మడికొండలో కూడా భోజనం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో వెన్కాబ్ మార్కెటింగ్ మేనేజర్ కనకం రాజు, పీటీసీపీఏ ఆఫీసర్ రాంచంద్రారెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

పరకాల, ఫిబ్రవరి 22 : పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ చెల్పూరి వెంకటేశ్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలో నిర్వహిస్తున్న ఫాగింగ్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలు రోడ్లపై చెత్త వేయకుండా మున్సిపల్ సిబ్బందికి సహకరించాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

WANTED

★Wanted Helper for Cloth Showroom in Hyderabad. Food and Staying Facility is available. Call: 9000321282, 9849409986.
NT-09041_All

వృద్ధాశ్రమము

★హన్మకొండ వడ్డేపల్లి నందు ఆధునిక వసతులతో గత పది సంవత్సరాల నుండి 50 మంది వృద్ధులకు సేవలు అందిస్తూ నూతనంగా బ్లాకు అందుబాటులోకి తేవడం జరిగింది. సంప్ర: సెల్: 9949189357, 7287998022
NTW-332460

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

SSC సర్టిఫికెట్లు పోయినవి

నేను, మాడిశెట్టి అఖిల D/o రవి, వృత్తి: విద్యార్థిని R/o భీమారం, మం॥ హన్మకొండ. తేది.11-02-2025న హైదరాబాద్ వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ఖాజీపేట రైల్వేస్టేషన్‌లో దిగి భీమారం వెళ్లే సమయంలో నాయొక్క SSC MEMO, Study Certificates పోయినవి. ఎంత వెతికినను దొరకలేదు. కావున ఎవరికైన దొరికినచో సంప్రదించగలరు. సెల్ నెంబర్: 9121666096

HOUSE FOR SALE

★45 చ.గ.ల G+2 ఫర్నీషింగ్‌తో క్లియర్ టైటిల్ గలది. మెయిన్ రోడ్‌కు దగ్గరలో, రెనాల్డ్ స్కూల్ ఎదురుగా, ఎయిర్‌పోర్ట్ రోడ్, శంభునిపేట్, వరంగల్. సెల్: 9391565095/W: +18474431516.
NTW-6554

శ్రీలక్ష్మీగణపతి రియల్ ఎస్టేట్స్

★రామన్నపేటలో 70 గజాలు, 50 గ. G+1, 400 గజాలు, 72 గజాలు, 170 గజాలు G+2, 204 గజాలు G+2, 204 G+1, 66 G+2, 120 గజాలు చమన్ మావద్ద కలవు. సంప్ర: సెల్: 8096104080, 9292104080
NTW-326585

PLOT FOR SALE

★రాయగిరి కమాన్ దగ్గరలో వనమాలి టౌన్‌షిప్‌లో 133 Sq.yds., E/F ప్లాట్, 30 Ft. Road, LRS Rs. 1,000/- Paid, గజం: 6,000/-. Ph: 8897542838.
NT-1796

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పొరపాట్లకు తావివ్వొద్దు

పరకాల ఆర్డీవో డాక్టర్ కే నారాయణ

దామెరలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో నారాయణ

పరకాల/దామెర, ఫిబ్రవరి 22 : రానున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వొద్దని పరకాల ఆర్డీవో డాక్టర్ కే నారాయణ అన్నారు. పట్టణంలోని తన కార్యాలయంలో ఏసీపీ సతీశ్ బాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోలింగ్ అధికారులు, పోలీసులు సమన్వయంతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు. అలాగే, దామెర మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లోని పోలింగ్ కేంద్రాన్ని ఆర్డీవో నారాయణ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పనకు అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతివరలక్ష్మీదేవి, ఎంపీవో రంగాచారి, ఏవో రాకేశ్, ఎంఈవో రాజేశ్‌కుమార్, ఆర్ఐ భాస్కర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

నడికూడ : మండలంలోని ఎస్సెస్సీ విద్యార్థులకు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంఈవో హన్మంతరావు ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో ఆర్డీవో నారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు అవగాహన సదస్సుల వల్ల ఉత్తీర్ణత శాతం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఏవో జైసింగ్, ఎంపీడీవో చేతన్ కుమార్‌రెడ్డి, కార్యదర్శి భిక్షపతి పాల్గొన్నారు.

బొగ్గు లారీ బోల్తా

నడికూడ, ఫిబ్రవరి 22 : భూపాలపల్లి సింగరేణి బొగ్గును ఉప్పల్‌కు తరలిస్తున్న లారీ నడికూడ మండలకేంద్రం శివారులో శుక్రవారం రాత్రి ప్రమాదవశాత్తు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ రాజుకు ఎలాంటి గాయాలు కాలేదు. విషయం తెలుసుకున్న ఎస్సై రమేశ్‌నాయక్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

ఉప్పల్‌లో తిరుపతి ఎక్స్‌ప్రెస్‌కు హాల్టింగ్ ఇవ్వాలి

కమలాపూర్, ఫిబ్రవరి 22 : మండలంలోని ఉప్పల్ రైల్వేస్టేషన్‌లో కరీంనగర్-తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైలును హాల్టింగ్ ఇవ్వాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు శనివారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఉప్పల్ రైల్వే స్టేషన్ నుంచి భూపాలపల్లి, ములుగు, కరీంనగర్, హనుమకొండ జిల్లాలకు చెందిన ప్రజలు నిత్యం రైలు ప్రయాణం చేస్తుంటారని, ఎక్స్‌ప్రెస్ రైలును ఆపడం వల్ల వారికి సులువుగా ఉంటుందన్నారు.

మత్స్యగిరి జాతరకు కరెంటు సౌకర్యంపై పరిశీలన

శాయంపేట, ఫిబ్రవరి 22 : శాయంపేటలోని శ్రీమత్స్యగిరిస్వామి జాతర జరిగే మచ్చర్లయ గుట్ట వద్ద కరెంటు సౌకర్యం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ భిక్షపతి తెలిపారు. ఈ మేరకు విద్యుత్ శాఖ ఏఈ చందులాల్‌తో కలిసి జాతర జరిగే ప్రాంగణాన్ని శనివారం పరిశీలించారు. ఇక్కడ ఐదు విద్యుత్ స్తంభాలు, మినీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు.

పాటలు పాడుతున్న గాయని నీరజ

అలరించిన నీరజ స్వరఝరి

111 మేల్ సింగర్స్‌తో 12 గంటల నిర్విరామ పాటలు

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 22 : హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో గాయని నీరజ స్వరఝరి అందరినీ అలరించింది. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్ కోసం ఆమె 111 మంది మేల్ సింగర్స్‌తో 12 గంటలు నిర్విరామ గాన కోకిల సుశీల పాటలను ఆలపించారు.

గుడుంబా విక్రేత అరెస్టు

ఆత్మకూరు, ఫిబ్రవరి 22 : మండలంలోని పెద్దాపురం గ్రామంలో గుడుంబా విక్రయిస్తున్న ఒకరిని శనివారం రాత్రి అరెస్ట్ చేసినట్లు సీఐ సంతోశ్ తెలిపారు. గ్రామానికి చెందిన కక్కెర్ల సత్యం గుడుంబాను విక్రయిస్తున్నాడనే సమాచారం మేరకు అతడి ఇంటి వద్ద తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలో పారిపోతున్న సత్యంను పట్టుకుని ఆరు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు అతడిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. దాడుల్లో ఎస్సై తిరుపతి, కానిస్టేబుల్ క్రాంతి పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులను పరిశీలిస్తున్న డీఆర్‌డీవో శ్రీను

అర్వపల్లి, సిద్ధాపూర్‌లో ఉపాధి హామీ పనుల పరిశీలన

హసన్‌పర్తి, ఫిబ్రవరి 22 : మండలంలోని అర్వపల్లి, సిద్ధాపూర్ గ్రామాల్లో ఉపాధి హామీ పనులు, మహిళాశక్తి ఉపాధి హామీ భరోసా, పొలం బాట పనులతో పాటు నర్సరీలను శనివారం డీఆర్‌డీవో మేన శ్రీను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం నాటికి నర్సరీలో మొక్కలను పెంచేలా పనులు వేగవంతం చేయాలన్నారు. వేసవిలో పనుల వద్ద తాగునీరు, నీడ కోసం టెంట్‌లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో కరుణాకర్‌రెడ్డి, ఏపీవో విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలి

- రేవంత్‌రెడ్డికి దమ్ముంటే నా సవాల్ స్వీకరించాలి
- మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ

సమావేశంలో మాట్లాడుతున్న డీకే అరుణ

వరంగల్, ఫిబ్రవరి 22 : పార్టీ మారిన ఎమ్మెల్యేలచే రాజీనామా చేయించి ఉప ఎన్నికల్లో పోటీ చేయాలని, అప్పుడు మీ పాలనపై ప్రజలకు ఎంత విశ్వాసం, ఎంత నమ్మకం ఉందో తెలుస్తుందని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ సవాల్ విసిరారు. సీఎం రేవంత్‌రెడ్డికి దమ్ముంటే నా సవాల్ స్వీకరించాలని డిమాండ్ చేశారు. వరంగల్, ఖమ్మం,నల్లగొండ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆమె హనుమకొండ జిల్లా బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ఏడాది పాలనపై తనకు తాను సీఎం రేవంత్‌రెడ్డి సొంత డబ్బా కొట్టుకుంటున్నారని ఆమె ఎద్దేవా చేశారు. కేంద్రంలోని మోదీ పాలనకు రాష్ట్రంలోని రేవంత్ పాలనకు నక్కకు నాగ లోకానికి ఉన్న తేడా ఉందన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని ఎద్దేవా చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను మరిచిపోయారన్నారు. 2003 డీఎస్సీ అభ్యర్థులకు ఓపీఎస్ అమలు చేయలేదన్నారు. ఇప్పటికీ నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయడం లేదని విమర్శించారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోశ్‌రెడ్డి, మాజీ ఎంపీ సీతారాంనాయక్, మాజీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ పాల్గొన్నారు.

గట్టు మల్లన్న జాతరకు ఏర్పాట్లు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో రమేశ్ రాథోడ్

వేలేరు, ఫిబ్రవరి 22 : మహాశివరాత్రి సందర్భంగా మల్లికుదుర్ల గట్టు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని హనుమకొండ ఆర్డీవో రమేశ్ రాథోడ్ అధికారులకు సూచించారు. శనివారం ఆలయ ఆవరణలో వివిధ శాఖల అధికారులతో జాతర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతర సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో జాతరను విజయవంతం చేయాలని సూచించారు. యువకులు జాతర సమయంలో వలంటీర్లుగా ముందుకు రావాలని కోరారు. సమావేశంలో ఈవో అద్దంకి నాగేశ్వరరావు, ఎంపీడీవో లక్ష్మీప్రసన్న, తహసీల్దార్ కొమి, ఎస్సై సురేశ్, ఎంపీవో భాస్కర్, విద్యుత్ ఏఈ కుమారస్వామి, మిషన్ భగీరథ ఏఈ సుధారాణి, వైద్యాధికారి మేఘన, అర్చకుడు మహేశ్‌శర్మ, ఆర్ఐ సురేందర్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

వరంగల్, ఫిబ్రవరి 22 : ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు పనుల నేపథ్యంలో హనుమకొండ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డీఈ సాంబారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు ఉదయం 9 నుంచి 11 గంటల వరకు కోర్టు వెనుక వైపు ప్రాంతంతో పాటు అదాలత్ జంక్షన్ ప్రాంతంలో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

క్రీడా పరికరాల పంపిణీ

ఐనవోలు, ఫిబ్రవరి 22 : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో జడ్పీహెచ్‌ఎస్ పంథిని హెచ్‌ఎం, ఎంఈవో పులి ఆనందం అధ్యక్షతన లయన్స్ క్లబ్ కాకతీయ వారి ఆధ్వర్యంలో రేవూరి రమణారెడ్డి దాతల సహకారంతో శనివారం విద్యార్థులకు క్రీడా పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్లబ్ అధ్యక్షుడు యాదవరెడ్డి, మోహన్, రామచంద్రారెడ్డి, వెంకటరమణారెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

క్రీడా పరికరాలను పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

టీజీ సెట్‌కు ఏర్పాట్లు పూర్తి

మడికొండ, ఫిబ్రవరి 22 : గురుకులాల్లో 2025-26లో 5 నుంచి 9వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఆదివారం నిర్వహించనున్న ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు చేసినట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల జిల్లా కోఆర్డినేటర్ దాసరి ఉమామహేశ్వరి తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రానికి 9.30 గంటల వరకే చేరుకోవాలని, ఎగ్జామ్ ప్యాడ్, బ్లూ లేదా బ్లాక్ పెన్, హాల్ టికెట్ తప్పకుండా తెచ్చుకోవాలని సూచించారు. స్మార్ట్ వాచ్‌లు, కాలిక్యులేటర్లు, సెల్‌ఫోన్లు అనుమతించమని స్పష్టం చేశారు.

ల్యాదెళ్లలో వైద్య శిబిరం

దామెర, ఫిబ్రవరి 22 : మండలంలోని ల్యాదెళ్ల గ్రామంలో రెడ్‌క్రాస్ హనుమకొండ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్యులు బీపీ, షుగర్, రక్త పరీక్షలను చేసి ఉచితంగా మందులను అందజేశారు. రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ విజయచందర్‌రెడ్డి మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సేవలను రోగులకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ జే కిషన్‌రావు, డాక్టర్ మహ్మద్ తయార్‌మసూద్, సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, గంగాధర్, సతీశ్, శ్రీకాంత్, రమేశ్, పోశాలు పాల్గొన్నారు.

నీళ్లున్నా తప్పని తాగునీటి కష్టాలు

- ఉప్పల్ గ్రామంలో ట్యాంకర్లతోనే నీటి సరఫరా
- పట్టించుకోని పంచాయతీ అధికారులు

ఉప్పల్‌లో ట్యాంకర్ నీటిని పట్టుకుంటున్న గ్రామస్తులు

కమలాపూర్, ఫిబ్రవరి 22 : చుట్టూ నీళ్లు ఉన్నా తాగునీటి కష్టాలు తప్పడం లేదు. మండలంలోని ఉప్పల్ మేజర్ పంచాయతీలోని 9, 10వార్డుల్లో పైపులైన్ దెబ్బతిని నెల రోజులు గడిచింది. ఎండాకాలం ప్రారంభం కావడం, నల్లా నీళ్లు రాకపోవడంతో వార్డుల్లో నివాసం ఉండే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ పంచాయతీలో నిధులు లేక పోవడంతో నెల రోజులుగా పంచాయతీ సిబ్బంది ట్యాంకర్‌తో నీటిని అందిస్తున్నారు. అయినప్పటికీ నీళ్లు సరిపోవడం లేదు. పైపులైన్ నిర్మాణం చేపట్టాలని గ్రామీణ నీటి పారుదల శాఖ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై ఈవో శ్రీనివాస్‌ను వివరణ కోరగా పైపులైన్ దెబ్బతిందని, గ్రామీణ నీటి పారుదల శాఖ అధికారులకు చెప్పినట్లు తెలిపారు. నిధులు మంజూరు చేయాలని కోరినట్లు పేర్కొన్నారు.

అడ్డదారుల్లో ఇసుక అక్రమ రవాణా

అధిక ధరలకు విక్రయం

మానేరు ఇసుకను డంప్ చేసి ఖాళీగా వెళ్తున్న ట్రాక్టర్లు

కమలాపూర్, ఫిబ్రవరి 22 : పోలీసులు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి కట్టుదిట్టం చేయడంతో ఇసుక మాఫియా అడ్డదారులు తొక్కుతోంది. కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలోని విలాసాగర్, కల్లుపల్లే, తనుగుల గ్రామాలకు చెందిన ట్రాక్టర్ల యజమానులు మానేరు వాగు ఇసుకను రాత్రికి రాత్రే అడ్డదారుల్లో కమలాపూర్ మండలంలోని పలు గ్రామాల్లోకి తరలిస్తున్నారు. మండలంలోని అంబాల, ఉప్పల్ గ్రామాల్లో పోలీసులు చెక్ పోస్టులు ఏర్పాటు చేయడంతో ఈ దారుల గుండా రాకుండా అడ్డదారుల్లో తరలిస్తూ ఖాళీ ట్రాక్టర్లతో ఉదయం తిరుగుపయనమవుతున్నారు. చెక్ పోస్టుల వద్ద పోలీసులు ఉంటున్నారని దారి మళ్లించి ఇసుక తరలిస్తూ అధిక ధరలకు అమ్ముతున్నారు. పోలీసులు పట్టుకుంటున్నారని ట్రాక్టర్ యజమానులు ఒక్కో ఇసుక ట్రిప్పుకు రూ.5వేలకుపైగా తీసుకుంటున్నట్లు తెలిసింది. పోలీసులు కట్టుదిట్టంగా తనిఖీలు చేసినా ఇసుకను అడ్డదారుల్లో తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

సత్రాంగి ఉత్సవ్‌లో పాల్గొన్న చైర్మన్ కుమార్ యాదవ్

అంబరాన్నంటిన ఫైన్ సత్రాంగి ఉత్సవ్

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 22 : హనుమకొండలోని ఫైన్ హైస్కూల్ విద్యార్థులు సత్రాంగి ఉత్సవ్ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. జూటవర్ మ్యూజిక్, రిథమ్, కల్చర్ అండ్ ట్రెడిషన్, కోఆర్డినేషన్, డెడికేషన్, పర్ఫెక్షన్ అంశాలను తమ నృత్యాల్లో ప్రదర్శించారు. అంతేకాకుండా మెసేజ్ ఓరియంటెడ్ పర్ఫార్మెన్స్‌తో విద్యార్థులు అందరినీ ఆకట్టుకున్నారు. ముఖ్యఅతిథిగా ఫైన్ విద్యాసంస్థల ఛైర్మన్ మూగల కుమార్‌యాదవ్ పాల్గొని విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను గుర్తించడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో ఫైన్ స్కూల్ కరెస్పాండెంట్ మూగల రమాయాదవ్, ప్రిన్సిపాల్ సబిత పాల్గొన్నారు.

'శ్రీ చైతన్య యాజమాన్యంపై కేసు నమోదు చేయాలి'

వరంగల్,ఫిబ్రవరి 22 : శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థిని డేగల యోగానందిని ఆత్మహత్య నేపథ్యంలో పాఠశాల యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం సంఘం ఆధ్వర్యంలో హనుమకొండలోని పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు మర్రి మహేశ్ మాట్లాడుతూ శ్రీచైతన్య, నారాయణ లాంటి కార్పొరేట్ విద్యా సంస్థల్లో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడడం బాధాకరమన్నారు. ర్యాంకుల కోసం విద్యార్థులపై యాజమాన్యాలు ఒత్తిడి పెంచడం వల్లే ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నారు. వెంటనే శ్రీచైతన్య విద్యాసంస్థల పర్మిషన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పవన్, వినయ్, అనిల్, రాజేశ్, సంతోశ్, గణేశ్, ఆశోక్, శ్రీను పాల్గొన్నారు.

కిడో సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభం

ఎగ్జిబిట్ల గురించి వివరిస్తున్న చిన్నారులు

నయీంనగర్, ఫిబ్రవరి 22 : గోపాలపురం కల్లుమండువా సమీపంలోని కేంబ్రిడ్జ్ మాంటిసోరి ప్రీస్కూల్‌లో శనివారం కిడో సైన్స్ ఎగ్జిబిషన్-2025 నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కేఆర్ దిలీప్ కుమార్, రాష్ట్ర నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారులు చేసిన ప్రాజెక్టుల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తాబేటి శ్రావణి, మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణ, సతీశ్, రామప్ప అకాడమీ చైర్మన్ చంద్రమోహన్‌గౌడ్, మనోహర్ పాల్గొన్నారు.

తైక్వాండోలో గురుకుల విద్యార్థినుల ప్రతిభ

పతకాలు సాధించిన విద్యార్థినులు

శాయంపేట, ఫిబ్రవరి 22 : శాయంపేటలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినులు తైక్వాండో పోటీల్లో ప్రతిభ చూపి, పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ రజిని శనివారం తెలిపారు. భూపాలపల్లిలో జరిగిన తైక్వాండో చాంపియన్‌షిప్-2025 పోటీల్లో గురుకుల విద్యార్థినులు ధరణి, వర్షిణి, సాత్విక, రచన, విశ్వశ్రీ బంగారు పతకాలు సాధించినట్లు తెలిపారు. అలాగే, ఏడుగురు వెండి పతకాలు, ఎనిమిది మంది కాంస్య పతకాలు గెలిచారని పేర్కొన్నారు. పతకాలను సాధించిన విద్యార్థులతోపాటు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు స్రవంతి, రోహిణిని ప్రిన్సిపాల్ అభినందించారు.

ఎంఈవో భిక్షపతిని సన్మానిస్తున్న గురుకుల విద్యార్థినులు

టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

శాయంపేట, ఫిబ్రవరి 22 : టెన్త్‌లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంఈవో గడ్డం భిక్షపతి అన్నారు. మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో టెన్త్, ఇంటర్ విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంఈవో హాజరై మాట్లాడారు. ఎలాంటి భయం లేకుండా పరీక్షలను రాయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్ పేపర్‌ను విడుదల చేస్తున్న ఎస్సై శివకృష్ణ

విద్యార్థులు లక్ష్యంతో చదువుకోవాలి

పరకాల, ఫిబ్రవరి 22 : విద్యార్థులు లక్ష్యంతో చదువుకుని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఎస్సై శివకృష్ణ అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించగా ఎస్సై శివకృష్ణ ప్రశ్నా పత్రాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బొచ్చు కల్యాణ్, మడికొండ ప్రశాంత్, బొజ్జ హేమంత్, బొచ్చు ఈశ్వర్ పాల్గొన్నారు.

డిగ్రీ విద్యార్థుల క్షేత్ర పర్యటన

పరకాల, ఫిబ్రవరి 22 : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు శనివారం క్షేత్ర పర్యటనకు తరలివెళ్లారు. హిస్టరీ విభాగం ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని కోటగుళ్లను సందర్శించారు. హిస్టరీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ మల్లయ్య ఆధ్వర్యంలో విద్యార్థులు కాకతీయుల నాటి కోటగుళ్ల చరిత్రను తెలుసుకున్నారు.